నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

శనివారం 7 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 7, 2023

WARANGAL HANUMAKONDA

పేజీలు : 16
PAGES

రెండు నియోజకవర్గాల్లో
పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు

ఓరుగల్లులో ప్రత్యర్థుల గుండెలు జల్లుమనేలా సభలు

తెలంగాణ ఉద్యమానికి ఓరుగల్లే ఊపిరిలూదింది

మొదటినుంచీ అండగా ఉన్న
ఇక్కడి ప్రజలకు రుణపడి ఉంటా..

బీఆర్ఎస్ వైపు స్కీములు..
కాంగ్రెస్ వైపు స్కాములు..

ఈ గట్టున రైతుబంధు.. ఆ గట్టున రాబందులు

తెలంగాణను కాంగ్రెస్ 60 ఏండ్లు ఆగం చేసింది

ఒకేరోజు 15,072 మందికి సంక్షేమ పథకాలు
అందించడం గొప్ప విషయం

ఎన్నికల వేళ ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి

వరంగల్ పశ్చిమ, తూర్పు నియోజకవర్గ సభల్లో
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ,
పురపాలక శాఖ మంత్రి కేటీఆర్



వరంగల్ పశ్చిమలో దాస్యం వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్న మంత్రి కేటీఆర్

వెస్ట్‌లో వినయన్నను
రికార్డ్ మెజారిటీతో గెలిపించాలి
ఈస్ట్‌లో నిలిచేది గెలిచేది నరేందరే



# దాస్యం, నన్నపునేనిని ఆశీర్వదించండి



వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా నన్నపునేని నరేందర్‌ను ఆశీర్వదించాలని కోరుతున్న మంత్రి కేటీఆర్



హనుమకొండలోని హయగ్రీవాచారి మైదానంలో బీఆర్ఎస్ బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చిన ప్రజలు, పార్టీ శ్రేణులు



'అన్నా అంటే నేనున్నా' అని స్పందించే అద్భుతమైన నాయకుడు దాస్యం వినయ్‌భాస్కర్, మీ అందరి అభిమాన నాయకుడు నన్నపునేని నరేందర్‌ను మరోసారి ఆశీర్వదించి రికార్డు మెజార్టీతో గెలిపించాలి' అని వరంగల్ పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల ప్రజలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. హనుమకొండలోని హయగ్రీవాచారి మైదానంలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్‌లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ బహిరంగ సభ, సంక్షేమ సభల్లో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్‌తో కలిసి మంత్రి రామన్న మాట్లాడారు. వచ్చే ఎన్నికలు చాలా కీలకమైనవని, ప్రజలు బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కేసీఆర్ వైపా.. స్కాములు, అబద్ధాలు, మోసాలతో కాలం గడిపే బీజేపీ, కాంగ్రెస్‌లవైపా తేల్చుకోవాలని కోరారు.

-వరంగల్, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/
వరంగల్ (నమస్తే తెలంగాణ)

## అభివృద్ధి, సంక్షేమ ఉత్సవం

- మంత్రి కేటీఆర్ ఆధ్వర్యాన ప్రగతి జాతర
- నగరంలో రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన
- వరంగల్ ఈస్ట్, వెస్ట్ నియోజకవర్గాల్లో వేలాది మందికి సంక్షేమ ఫలాల అందజేత
- దూపకుంటలో పేదల డబుల్ బెడ్‌రూం ఇండ్లు, మడికొండలో క్వాడ్రంట్ టెక్నాలజీస్ ప్రారంభం
- పబ్లిక్ గార్డెన్‌లో ఐటీ టవర్, హనుమకొండ బస్టాండ్ పనులకు శ్రీకారం
- వరద ముంపు నివారణ పనులకు శంకుస్థాపన

- మధ్య పేజీలో

## బీఆర్ఎస్‌లో కేటీఆర్ జోష్

- ఈస్ట్, వెస్ట్ నియోజకవర్గాల్లో సభలకు పోటెత్తిన పార్టీ శ్రేణులు, సంక్షేమ పథకాల లబ్ధిదారులు
- ఉత్సాహంగా తరలివచ్చిన ప్రజలు
- గులాబీ కార్యకర్తల్లో నూతనోత్తేజం నింపిన రామన్న
- రెండు సభల విజయవంతం.. కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల హర్షం
- కోలాటం, డప్పు వాయిద్యాలతో మంత్రికి స్వాగతం
- ఆటపాటలతో అలరించిన ఏపూరి సోమన్న, మధుప్రియ

# సర్కారు బడులకు విద్యార్థుల క్యూ



హనుమకొండ లష్కర్‌బజార్‌లోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ప్రాథమిక పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ ప్రారంభించి చిన్నారులకు టిఫిన్ తినిపిస్తున్న మంత్రి ఎర్రబెల్లి

- సీఎం దూరదృష్టితో బడులు బలోపేతం
- ఇకపై పాఠశాలల్లో రోజుకో రకమైన అల్పాహారం
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- బ్రేక్‌ఫాస్ట్ కోసం ప్రతి ఏటా రూ.400 కోట్లు
- గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్
- అల్పాహారంతో చిన్నారుల ఆరోగ్యం పదిలం
- ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- లష్కర్‌బజార్ ప్రభుత్వ ప్రాక్టీసింగ్ పాఠశాలలో 'సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీం' ప్రారంభం

12



పోచమ్మమైదాన్ : పిల్లలకు అల్పాహారం వడ్డిస్తున్న బండా ప్రకాశ్ చిత్రంలో ఎమ్మెల్యే నరేందర్, కలెక్టర్ ప్రావీణ్య

# సర్కారు బడుల్లో పౌష్టికాహారం

పిల్లల ఆరోగ్య పరిరక్షణే సీఎం కేసీఆర్ ధ్యేయం

ముఖ్యమంత్రి ఆశయం అభినందనీయం

శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్

మెనూ అద్భుతం : నన్నపునేని

మట్టెవాడ ప్రభుత్వ పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభం

3